క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నూతన కమిటీ ఎన్నిక

అంబాజీపేట: వాకలగరువులో వైఎస్సార్ సీపీ గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చిన బాబు బుధవారం తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గోగి శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షు డిగా కడలి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి సత్యనారాయణ (బుజ్జి), కన్వీనర్‌గా వాకపల్లి శ్రీనివాసరావు (రెడ్డి), ఉప కన్వీనర్‌గా మల్లాడి రవికుమార్‌లు ఎన్నికయ్యారన్నారు. నూతన కమిటీ పార్టీ విధివిధానాలకు అనగు ణంగాను, అభివృద్ధికి పాటు పడాలని వివరిం చారు. నూతన కమిటీ సభ్యులకు పార్టీ నాయ కులు అభినందనలు తెలిపారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

మలికిపురం: మండలంలోని గుడిమెళ్ళంక గ్రామం తురకసావరంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కడలి లక్ష్మీప్రస న్నకు కువైట్ కేంద్రంగా పనిచేస్తున్న గృహ కార్మి కుల హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మె ల్యే రాపాక వరప్రసాదరావు చేతుల మీదుగా అం దజేశారు. బుధవారం గ్రామంలో జరిగిన కార్యక్ర మంలో ప్రసన్న తండ్రికి ఈ మొత్తాన్ని అందిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల కాశి, చింతా రాజబాబు, కడలి బులిరెడ్డి, అశోక్, గ్రూప్ సభ్యురాలు కంకిపాటి జయామణి, తెన్నేటి భాగ్య, ఎస్తేరురాణి పాల్గొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా పదవీ కాలం పొడిగింపు

మామిడికుదురు: రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పదవీ కాలాన్ని పొడిగిస్తూ శాస నసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ కార్యా లయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయని ఎమ్మెల్యే చిట్టిబాబు బుధవారం తెలిపారు. రెం డేళ్ల క్రితం నియమించిన కమిటీ పదవీ కాలం గత నెలలో ముగిసిందన్నారు. దాన్ని స్పీకర్ ఆదేశాల మేరకు పొడిగిస్తూ స్టేట్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ డాక్టర్ పీపీకే రామాచార్యుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

లేఖర్ల సంఘ అధ్యక్షుడిగా రామమోహనరెడ్డి

రావులపాలెం: స్థానిక రిజిస్ట్రేషన్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజు లేఖర్ల సంఘ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సంఘ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా కొవ్వూరి రామమోహన రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు తెలి పారు. అలాగే ఉపాధ్యక్షులుగా యలమర్తి సుబ్బారావు, సెక్రటరీగా ద్వారంపూడి అప్పా రెడ్డి, ట్రెజరర్‌గా పెచ్చెట్టి రాజశేఖర్‌లను ఎన్ను కున్నామన్నారు. ఇప్పటివరకూ అధ్యక్షుడిగా కొనసాగిన పులగుర్త రామారావు నుంచి నూతన సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీక రించినట్టు ఆయన తెలిపారు. రామమోహనరె డ్డికి సబ్ రిజిస్ట్రార్ రేవంత్, కార్యాలయ సిబ్బంది, లేఖర్ల సంఘ సభ్యులు, స్టాంప్ వెం డర్లు, తదితరులు అభినందనలు తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం

రాజోలు: రాజోలు కో–ఆపరేటివ్ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులు పీఎస్వీ సత్యనారాయణ, జకీరున్నీసా బేగంలను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా సత్కరించారు. నాడు–నేడు పనుల పూర్తి చేయడంతో పాటు పాఠశాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఉపాధ్యాయుల సేవలను స్థానికులు కొనియాడారు. ప్రధానో పాధ్యాయిని కేఎస్.పద్మావతి, ఉపాధ్యాయులు సయ్యద్ రూహీ, ఎం.శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్.వర్ధిని, ఆకుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: విద్యార్థులను ఉత్తమ విద్యార్థు లుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యా యులు పని చేయాలని ఎంపీపీ అంబటి భూలక్ష్మి అన్నారు. ముంగండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఏడు గురు ఉపాధ్యాయులను పాఠశాల అధ్యాపక సిబ్బంది, కమిటీ సభ్యులు బుధవారం ఘనం గా సత్కరించారు. హెచ్ఎం భమిడి రమణ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం పీపీ మాట్లాడారు. బదిలీ అయిన జీహెచ్ఎం లు బండారు సుభాషిణి, వి.శ్రీనివాసరావు, యర్రంశెట్టి వెంకట శ్రీనివాస్, వి.సుకేసిని, నక్కా గాయత్రి, విజయలక్ష్మి, జె.దుర్గారావు లను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్ర మంలో కేవీ కుమార్, డీవీవీఎస్ఎస్ఎన్ రాజు, కె.సత్యనారాయణ, వలీ, యాళ్ల శ్రీనివాస్, పిని శెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ మానిటర్స్ బహూకరణ



ఆలమూరులోలో కంప్యూటర్ మానిటర్స్‌ను బహూకరిస్తున్న దాత పాపారావు

ఆలమూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ మానిటర్స్ బహూకరించారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వంటిపల్లి పాపా రావు సుమారు రూ.30 వేలు విలువైన కంప్యూట ర్ మానిటర్స్‌ను తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ ఐపీ శెట్టికి అందజేశారు. కొద్దికాలంగా కార్యాలయంలో కంప్యూటర్స్ సక్ర మంగా పనిచేయకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై స్పందించి మానిటర్స్‌ను బహూకరించిన దాత పాపారా వుకు రెవెన్యూ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కార వేదిక సురక్ష

- ఎమ్మెల్యేలు చిట్టిబాబు,
- వివిధ గ్రామాల్లో ధ్రువపత్రాల పంపిణీ



అప్పనపల్లిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

మామిడికుదురు: సమస్యల పరిష్కార వేదికగా జగ నన్న సురక్ష పనిచేస్తోందని ఎమ్మెల్యే కొండేటి చిట్టి బాబు పేర్కొన్నారు. సీఎం జగన్ సారథ్యంలో దళారుల ప్రమేయం లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. బి.దొడ్డవరం లో బుధవారం జరిగిన జగనన్న సురక్షలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రెండు సచివాలయాల పరిధిలోని 2,164 మందికి పలు రకాల సర్టిఫికెట్లను చిట్టిబాబు అందజేశారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొం దలేని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మోక్షం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ, పీఏ సీఎస్ చైర్మన్లు గెద్దం కృష్ణమూర్తి, కటకంశెట్టి ఆదిత్య కుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ జక్కంపూడి వాసు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తపేటలో..

కొత్తపేట: మండలంలోని వానపల్లి సచివాయం–2 పరిధిలో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వ హించారు. తహసీల్దార్ జీడీ కిశోర్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ రమాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ నాయ కత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ విప్లవం తీసుకువచ్చిందన్నారు. సుమారు వెయ్యి మందికి 11 రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దుప్పలపూడి మాధవరావు, ఇసుకపట్ల సునీల్, సెక్రటరీ వీవీ రామన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలివెల సచివాలయం–2 పరిధిలోనూ సురక్ష శిబిరం నిర్వహించారు.

ఎంపీడీఓ ఈ.మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ మార్గన గంగాధరరావు ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. 2672 మంది వివిధ పత్రాలకు దరఖాస్తులు రాగా వాటిలో 2653 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తులా సూర్యనారాయణ, ఉమా కొప్పేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ భమిడి పాటి దుర్గాలక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ నాయ కులు ఇసుకపట్ల పండు, కోసూరి సూరపరాజు, అవిడి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మూలస్థాన అగ్రహారంలో..

ఆలమూరు: మండలంలోని మూలస్థాన అగ్రహారం –1, పెనికేరు–1 గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్‌లు లంక వరప్రసాదరావు, వసుం చిన్నావతి ఆధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరాల ఏర్పాటు జరిగింది. తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీఓ



వానపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న డేవిడ్‌రాజు, రమాదేవి

కె.జాన్‌లింకన్ నేతృత్వంలో రెండు అధికార బృం దాలు అర్హులైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలను మంజూరు చేశారు. రెండు గ్రామాలకు సంబంధిం చి 1049 మంది లబ్ధిదారులు మంజూరుకు దరఖాస్తు చేసుకోగా అందులో తక్షణమే 918 మం ది సమస్యలను పరిష్కరించి అక్కడికక్కడే ధ్రువప త్రాలను మంజూరు చేశారు. ఎంపీపీ తోరాటి లక్ష్మ ణరావు, కార్యదర్శులు పాలింగి రాజు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం ద్వారా నీరు విడుదల



వసంతవాడలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: రెండు వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.20 లక్షలతో సోమసుందర రెడ్డి ఎత్తిపోతల పథకం అభివృద్ధి పనులు చేసి సాగునీరు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. బుధవారం మండలం లోని వసంతవాడ సమీపాన ఎత్తిపోతల పథకంలో మూడు మోటార్ల స్విచ్ ఆన్‌చేసి సాగునీరు విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులంతా కలసిక ట్టుగా ఉండి ఎప్పటికప్పుడు కమిటీ వారికి సక్రమం గా నీటి తీరువా చెల్లిస్తే ఎత్తిపోతల పథకం నిరాటం కంగా కొనసాగుతుందన్నారు. అందుకు రైతులం తా సహకరించాలన్నారు. అనంతరం సకాలంలో పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ను రైతులతో కలసి శాలువా కప్పి సన్మానించారు. తొలుత దివంగత చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, పార్టీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ ఎంపీపీ పీఎస్ రాజు, ఎంపీడీఓ నాతి బుజ్జి, ఏపీఐడీసీ అధికారులు, పాల వెంకటరమణ, లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ సభ్యులు సరిపెల్ల వాసు, పట్టాబి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుతీర్చుకున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

మండలంలోని మెర్లపాలెంలో వేంచేసిన కనకదు ర్గమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ పసుపులేటి శ్రీనివాసరావు మొక్కిన మొక్కును తీర్చుకున్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

అంబాజీపేట: గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వ రరావు సచివాలయ ఏఎన్ఎంలకు సూచించారు. అంబాజీపేట పీహెచ్‌సీలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్–3 ఏఎన్ఎంలు మొదటి ఇంక్రిమెంట్ మంజూరైన సందర్భంగా వైద్యాధికారి వి.గౌతమి అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రేడ్–3గా ఏఎన్ఎంలను ఏడాది క్రితం గుర్తించి తొలి ఇంక్రి మెంట్‌ను సీఎం జగన్ మంజూరు చేయడం అభినం దనీయమన్నారు. అనంతరం అంబాజీపేట పీహెచ్ సీలో 10, ముక్కామల పీహెచ్‌సీలో 9 మంది ఏఎన్ ఎంలకు ఇంక్రిమెంట్ మంజూరు ఉత్తర్వులను అం దజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి కె.శ్రీనివాస్, సీహెచ్‌వో బి.అప్పారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'అల్లూరి'కి ఎంపీ నివాళులు



కృష్ణంరాజు కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపీ అనురాధ

సఖినేటిపల్లి: రాజోలు మాజీ ఎమ్మెల్యే అల్లూరు కృష్ణం రాజు చిత్రపటం వద్ద అమలాపురం ఎంపీ చింతా అనురాధ నివాళులర్పించారు. ఈ మేరకు సఖినేటిప ల్లిలోని ఆయన ఇంటి వద్ద కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కృష్ణంరాజు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. వెంట రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, రొటే రియన్ కేవీ రామకృష్ణంరాజు, వీవర్స్ సొసైటీ అధ్య క్షుడు జాన శంకరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల బ్రహ్మాజీ, నాయకులు కేఎస్ఎన్ రాజు, బళ్ళ నోబుల్ ప్రభాకర్, ముప్పర్తి త్రిమూర్తులు, కుసుమ చంద్రశే ఖర్, తెన్నేటి కిషోర్, గెద్దం తులసీ భాస్కరరావు, నడిం పల్లి వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు.

సంక్షేమమే ఊపిరిగా ప్రభుత్వ పాలన

అంబాజీపేట: అన్ని వర్గాల సంక్షేమమే ఊపిరిగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని వివరించారు. స్థానిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు గడిచిన నాలుగేళ్లలో చేకూరిన లబ్ధితో రూపొందించిన సంక్షేమ బ్రోచర్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పరిపాలన సాగిస్తూ ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు కళ్లు కుడుతున్నా యన్నారు. ప్రతిపక్షాల బురద రాజకీయాల్ని ప్రజలే తిప్పికొట్టాలని, ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మ ణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, కొర్లపాటి కోటబాబు, మైలా ఆనందరావు, కుడుపూడి సతీష్, మట్టపర్తి హరి, కుసుమ శ్రీను, వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన..



దిండిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

మలికిపురం: సీఎం జగన్ హయాంలో ప్రజల వద్దకే పరిపాలన అమలు జరుగుతుందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం మండలంలోని దిండిలో గడప గపడకూ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాపాక పాల్గొని ఇంటింటికీ పర్యటించారు. ప్రజల సమస్యలు, వారి అవసరాలను అడిగి తెలుసు కున్నారు. మనం చేసిన అభివృద్ధి చెప్పమని సీఎం జగన్ ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు పంపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన కూడా జర గాలని భావించిన సీఎం ఆ దిశగా ముందుకు సాగుతు న్నారని అన్నారు. జల్‌జీవన్ పేరుతో ఇంటింటికీ తాగు నీటి కుళాయిలు వేయించి ప్రజలు ఇబ్బందులు పడ కుండా చేస్తున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అడబాల వీర బ్రహ్మాజీరావు, నల్లి గంగన్న, గొల్ల సుధాకరరెడ్డి, గొల్ల రమేష్, దేవ కుమార్, దేవ శ్యాం బాబు, నల్లి రాజు, గెద్దం బాల సుబ్రహ్మణ్యం, గుడాల ప్రసాద్, చింతా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మడికి కూరగాయల మార్కెట్ సమయ వేళల్లో మార్పు

ఆలమూరు: మండలంలోని మడికి అభయ ఆంజనే యస్వామి అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ క్రయ విక్రయాలకు సంబంధించి సమయ వేళల్లో మార్పులు చేసినట్లు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాలూరి సత్తిబాబు, దొండపాటి వెంకటేశ్వరరావు (బులిరెడ్డి) తెలిపారు. స్థానిక మార్కెట్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ ముఖ్య సలహాదారుడు పర్వతనేని వెంకట రామారావు, కార్యదర్శి చెల్లబోయిన సింహాచలంలు విలేకరులతో మాట్లాడారు. ఇక నుంచి ప్రతిరోజు ఉదయం ఐదు నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంకాలం ఆరు గంటల వరకు మార్కెట్‌లో కార్యకలాపాలు జరుగుతాయన్నారు. రాష్ట్ర నలుమూ లల నుంచి వస్తున్న వ్యాపారులు, రైతులు ఈ మార్పును గమనించాలని వారు సూచించారు.

కమ్యూనిటీ నర్సరీలు ఏర్పాటు చేసుకోండి

మలికిపురం: గ్రామాల్లో రైతుల కమ్యూనిటీ నర్స రీలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా కూరగాయలను పండించడంతో పాటు కూరగాయల నారు కూడా తయారు చేసుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ ఎలియాజరు పేర్కొన్నారు. బుధవారం మలికిపురం మండలం లక్కవరంలో కమ్యూనిటీ నర్సరీ, సూర్యమండలం మోడల్స్‌పై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన కార్య క్రమం జరిగింది. సూర్య మండలం మోడల్ ద్వారా 15 రకాల కూరగాయలను, ఆకు కూరలను పండిం చవచ్చని తద్వారా ఎరువులు, పురుగుమందుల రహిత కూరగాయలను పెరటి తోటల్లో పండించి ప్రజలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందిం చాలని సూచించారు. గ్రామాల్లో సిబ్బంది విస్తృతం గా పర్యటించి ఈ ప్రాజెక్టుపై రైతులకు మరింత అవగాహన పెంచాలని సూచించారు. కార్యక్రమం లో ప్రాజెక్టు మాస్టర్ ట్రైనీలు జమలయ్య, జోసెఫ్, ప్రకృతి వ్యవసాయ మండల ప్రాజెక్టు మేనేజర్ మట్ట శ్రీనివాసరావు, యశోదాదేవి, వ్యవసాయా ధికారి కె.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

22న వాహనాల వేలం

కొత్తపేట: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 22న (శనివారం) ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్టు ఎస్ఈబీ సీఐ మద్దాల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్ఈబీ ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు 6 వాహనాలకు ఏఈఎస్ సమక్షంలో స్థానిక స్టేషన్ ఆవరణలో ఏఈఎస్ సమక్షంలో వేలం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇతర వివరాలకు ఎస్ఈబీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

నదీపాయలో రహదారి గట్టును తాకిన వరదనీరు



బూరుగులంక రేవులో అర్ధరాత్రి తాత్కాలిక రహదారి గట్టును తాకిన వరద

పి.గన్నవరం: వశిష్ట నదీపాయలో జి.పెదపూడి రేవులో నాలుగు లంక గ్రామాల రాకపోకలకు తాత్కాలికంగా నిర్మించిన రహదారి గట్టును బుధవారం వరదనీరు తాకింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో బుధవారం రాత్రికి ఈ గట్టు కొట్టుకుపోయే అవకాశం ఉంది. ఈ గట్టు తెగిపోతే ఊడిమూడిలంక, జి.పెదపూడిలంక, అరిగెలవారిపేట, బూరుగులంక గ్రామాల ప్రజలు నాలుగు నెలల పాటు పడవలపై ప్రయాణించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ సిబ్బందిని అప్ర మత్తం చేసి రెండు బోట్లను ఏర్పాటు చేసినట్టు తహసీ ల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు.

అనారోగ్య బాధితులకు రూ.32 వేల సాయం



సత్యవతి కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న సభ్యులు

రావులపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు బుధవారం రూ.32 వేల ఆర్థిక సాయాన్ని అందజేశా రు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన అన్నాబత్తుల అనిల్ కుమార్ ఒక ప్రైవేట్ కం పెనీలో పని చేస్తున్నాడు. అతడికి కిడ్నీకి సంబంధిం చిన వ్యాధితో విజయవాడలో డయాలసిస్ చేయించు కుంటున్నాడు. పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతున్న అతడికి సాయం చేయాలని సంఘ సభ్యు లను కోరగా అతడి భార్య సుజాతకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసినట్టు సంఘ సభ్యులు తెలి పారు. అలాగే ఆలమూరు మండలం జొన్నాడకి చెం దిన బుడిగి సత్యవతి కొంతకాలంగా తీవ్ర అనారో గ్యంతో బాధపడుతుంది. తల్లి, చెల్లితో కలసి ఒక పూరి పాకలో నివాసం ఉంటున్నారు. ఇటీవల సత్యవతి అనారోగ్యంతో మృతి చెందింది. సాయం చేయమని కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితిని కోరగా వారికి దిన కార్యక్రమం, జీవనోపాధికి రూ.22 వేల ఆర్థిక సాయం అందజేసినట్టు సభ్యులు తెలిపారు.

వలంటీర్లకు వందనం

ప్రాణాలకు తెగించి సేవలు



అప్పనపల్లిలో వరదనీటిలో ఆహార పొట్లాలు తీసుకువెళ్తున్న వలంటీర్ నాగరాజు

గతేడాది గోదావరి వరద పోటెత్తిం ది. ఎటు చూసినా ఇళ్లను వరద చుట్టు ముట్టింది. ఈ పరిస్థితుల్లో అప్పనపల్లిబా డవకు చెందిన వలంటీర్ నీతిపూడి నాగరాజు మూడు న్నర అడుగుల వరద నీటిలో సంచితో ఆహార పొట్లాలు భుజంపై మోసుకుని ఇంటింటికీ వెళ్లి తన పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు చెందిన బాధితులకు ఆహార పొట్లాలతో పాటు ప్రభుత్వం అందించిన సహాయాన్ని అందజేశాడు. – మామిడికుదురు

ప్రజలకు అవగాహన కల్పిస్తూ..



బి.దొడ్డవరంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో వలంటీర్ రాజ్‌కుమార్

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడంతో పాటు ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పి స్తూ బి.దొడ్డవరం గ్రామానికి చెందిన వలంటీర్లు ఆకుమర్తి రాజ్‌కుమార్ తన వంతు సేవలందించారు. ఇతను గోదావరి వరదల సమయంలో బాధితులకు ప్రభుత్వ సాయాన్ని సకా లంలో అందించడంతో పాటు కోవిడ్ సమయంలోను చురుగ్గా పాల్గొని ప్రజల మన్ననలందుకున్నాడు. – మామిడికుదురు

వలంటీర్ వల్లే చేయూత మంజూరైంది



వలంటీర్ కురుపూడి ధనుంజయ్ వల్లే నాకు వైఎస్సార్ చేయూత పథకం మంజూరైంది. గతేడాది క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్ బసవతా రకం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాను. ఆ సమయంలోనే వైఎస్సార్ చేయూత పథకం కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఈ–కేవైసీ చేయించుకుంటే కాని పథకం మంజూరు రాదని తెలిసింది. దీంతో నా కుటుంబసభ్యులు మా పరిధిలోని వలంటీర్‌ను సంప్రదించారు. దీనిపై సత్వరం స్పందించిన వలంటీర్ ధనుంజయ్ హుటాహుటిన హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆస్ప త్రికి వచ్చి నేను మంచం మీద ఉండగానే ఈ–కేవైసీ చేయించుకున్నాడు. దీంతో నాకు మూడో విడత వైఎ స్సార్ చేయూత రూ.18750 మంజూరయ్యాయి. వలంటీర్ సేవలను ఎన్నటికి మరువలేను.

– కొల్లాబత్తుల నిర్మలకుమారి, పెనికేరు

పేదల సంతోషమే సీఎం లక్ష్యం

- వద్దిపర్రులో గడప గడపకూ..
- ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



వద్దిపర్రులో మహిళకు పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితరులు

ఆత్రేయపురం: సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం వెలి చేరు శివారు ఊదలమ్మ గొడపాలెం, వద్దిపర్రు శివారు మారిశెట్టిపాలెం, రజకపేటలో ఉన్న ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయమ్మా అంటూ జోరువానలో సైతం ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యల పరిష్కారానికై అధికారులకు ఆదేశాలిస్తూ ముందుకు సాగారు. ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా దళారులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు నేరుగా ఇంటికే ఇస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ఎలాంటి రికమెండే షన్లు లేకుండా అర్హతే ప్రామాణికంగా పని చేస్తుంద న్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోణం సాయిబాబు, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, పార్టీ మం డల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మాజీ సర్పంచ్ కొరు ప్రోలు వెంకటేశ్వరరావు, ఎంపీడీవో నాతిబుజ్జి, తహసీల్దార్ డీవీఎస్ అనిల్‌కుమార్, కొల్లి శ్యాంసన్, సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, గాదిరాజు రామకృ ష్ణంరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ఆస్పత్రుల అభివృద్ధి

పి.గన్నవరం: ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సీఎం జగన్ కృషి చేస్తు న్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో రూ.18 లక్షల విలువైన ఫుల్లీ ఆటోమేటెడ్ బయో కెమిస్ట్రీ ఎనలైజర్‌ను బుధ వారం ఆయన ప్రారంభించారు. అలాగే రూ.1.95 లక్షలతో కొనుగోలు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను చిట్టిబాబు ప్రారంభించారు. ఆస్పత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఎ.సూర్యనారాయణ అధ్యక్షతన జరి గిన అభివృద్ధి కమిటీ సమావేశంలో చిట్టిబాబు మాట్లాడారు. బయో కెమిస్ట్రీ అనలైజర్ ద్వారా 64 రకాల టెస్టులు నిర్వహిస్తారని వివరించారు. ఆస్పత్రికి మౌలిక సదుపాయాల కల్పనకు, ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు కృ షి చేస్తామన్నారు. ఎంపీడీఓ ఎం.భారతి, మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారు నాయుడు, కుడుపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం



దేవరపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న యువ శెట్టిబలిజ సంఘం సభ్యులు

రావులపాలెం: మండలంలోని దేవరపల్లి శివారు మట్టలదొడ్డిలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం రూ.15 వేల సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకుంది. ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం లో విత్తనాల వీరభద్రరావుకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతై ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడు తుంది. ఈ విషయం తెలుసుకున్న యువ శెట్టిబ లిజ సంఘం సభ్యులు తమ వంతుగా రూ.15 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవాధ్యక్షుడు యనమదల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థసారథి, కోశాధికారి మామిడిశెట్టి బాలాజీ, కార్యవర్గ సభ్యులు ముషిణి వెంకటరమణ, కడలి బీమా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే పారదర్శకంగా చేయాలి



అంబాజీపేటలో బీఎల్వోలకు సూచనలిస్తున్న ఆర్డీవో ముక్కంటి

అంబాజీపేట: ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వేను పార దర్శకంగా చేయాలని బూత్ లెవెల్ అధికారులకు కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి సూచించారు. అంబా జీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలను బీఎల్వోలకు బుధ వారం వివరించారు. ముక్కంటి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు ఫామ్ 6, 6ఏ ద్వారా చిరునామా, నియోజకవర్గాల మార్పులు ఫార్మ్ 8ఎ, మరణించిన వారి వివరాలను ఫార్మ్ 7 ద్వారా తొలగించడం కోసం బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్య టించి వివరాలు నమోదు చేయాలన్నారు. ఇంటింటా సర్వే ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు, ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియలు చేపట్టాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ బి.గో పాలకృష్ణ, తహసీల్దార్ టి.మంగతాయారు, ఆర్ఐ ఎం డీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధ వారం పోలింగ్ బూత్ స్థాయి కమిటీ సమావేశం జరి గింది. తహసీల్దార్ ఐపీ శెట్టి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండలంలోని 62 బూత్‌లకు సంబం ధించిన బీఎల్వోలు హాజరయ్యారు.

అయినవిల్లి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో తహసీ ల్దార్ నాగలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు బుధవారం ఓటర్ల నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించారు.

డీటీకు వినతిపత్రం అందజేత

సఖినేటిపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ భాస్కర్‌కు, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం, సఖినేటిప ల్లి శాఖ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. వీఆ ర్ఏల సమస్యల పరిష్కారానికై సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా వారు ఈ పత్రం ఇచ్చారు. పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా ఉన్న వారందరినీ వీఆర్ఏ లుగా నియమించాలని, అర్హులకు వీఆర్వో, అటెం డర్స్, వాచ్‌మన్‌లుగా ప్రమోషన్లు ఇవ్వాలని ఆ పత్రం లో వారు కోరారు. మండల గ్రామ శాఖ అధ్యక్షుడ డీ.దుర్గారావు, కార్యదర్శి ఆర్.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు త్రినాథ్ పాల్గొన్నారు.

యానాం మద్యం పట్టివేత

ఆత్రేయపురం: మండలంలోని ర్యాలిలో బుధవారం ఎస్ఈబీ జరిపిన దాడుల్లో 500 యానాం మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకోగా తరలిస్తున్న కారు సీజ్ చేశారు. కొత్తపేట ఎస్ఈబీ సీఐ ఎం.శ్రీనివాసు కథనం ప్రకారం ఎస్ఈబీ శాఖకు అందిన ముందస్తు సమా చారంతో జిల్లా ఎస్పీ, ఏఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఈబీ పోలీసులు, అమలాపురం టాస్క్‌ఫోర్స్ పోలీ సులు కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500 అక్రమ మద్యం సీసాలతో పట్టుబడ్డ ఖండవల్లి గనిరాజును అరెస్టు చేశారు. అలాగే కారు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీనివాసు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ కె.వీరబాబు. ఎస్ఈబీ సిబ్బందిని ఏఎస్పీ ఖాదర్ భాషా అభినందించారు.